క్లుప్తంగా

రవీందర్‌రెడ్డికి డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ గణితవిభాగం పరిశోధకుడు కొండం రవీందర్‌రెడ్డికి యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆ విభాగం సహఆచార్యుడు డాక్టర్ ఎల్‌పీ రాజ్‌కుమార్ పర్యవేక్షణలో రవీందర్‌రెడ్డి తన పరిశోధన పూర్తి చేయగా.. పీహెచ్‌డీ ప్రకటించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి మల్లారెడ్డి తెలిపారు.

ఆర్థిక సాయం



నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యుడు, ఉర్దూ పత్రిక పాత్రికేయుడు యూసుఫ్ షరీఫ్ గుండెపోటుతో శుక్రవారం మరణించారు. ఆయన అకాల మృతికి ప్రెస్ క్లబ్ కమిటీ ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ తదితరులు షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రెస్ క్లబ్ తరఫున రూ.25వేలు అందజేశారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నయీమ్ పాషా, కమటం వేణుగోపాల్, వరంగల్ ఐజేయూ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గా ప్రసాద్, నాయకులు సాగర్, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఖిలా వరంగల్: బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికలు, మహిళలు రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని వరంగల్ సఖీ కేంద్రం లీగల్ కౌన్సిలర్ శోభారాణి సూచించారు. ఈమేరకు శుక్రవారం ఖిలావరంగల్ మధ్యకోటలోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు శైలేంద్రనాథ్, సఖీ కేంద్ర నిర్వాహకురాలు శ్రీలత అధ్యక్షతన బాలికల రక్షణ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

వ్యక్తిత్వ వికాస తరగతులు

నయీంనగర్: ఈ నెల 13,14 తేదీల్లో హనుమకొండ అంబేడ్కర్ భవన్‌లో వంశీరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంపాక్ట్ ఫౌండేషన్‌తో ఉచిత వ్యక్తిత్వ వికాస, మానసిక, ఆర్థిక అభివృద్ధి తరగతులు తెలుగులో నిర్వహించనున్నట్లు వంశీరెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

మార్కెట్‌ను సందర్శించిన ఏజీ బీఎస్సీ విద్యార్థులు

వరంగల్: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని వరంగల్ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ(అగ్రికల్చర్) ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం ఎనుమాములలోని వరంగల్ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు పత్తి, మిర్చి యార్డులను సందర్శించి క్రయ, విక్రయాలను పరిశీలించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి బీవీ. రాహుల్‌తో కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈసందర్భంగా మార్కెట్‌కు వచ్చే పత్తి, మిర్చి, పసుపుతో పాటు ఇతర పంటల వివరాలను ఆయన విద్యార్థులకు వివరించారు.

యాప్‌ను వినియోగించుకోవాలి

కాజీపేట అర్బన్: పోస్టాఫీస్‌లో చిన్న పొదుపు ఖాతాలను తెరిచేందుకు ఆన్‌లైన్‌లో పోస్ట్‌ఇన్ఫో యాప్‌ను వినియోగించుకోవాలని హనుమకొండ పోస్టల్ సూపరింటెండెంట్ బానోత్ నందా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 20వ తేది నుంచి 28వ తేది వరకు నిర్వహించిన పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ బ్యాంకు మహామేళాకు అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్నారు. హనుమకొండ పోస్టల్ డివిజన్ తెలంగాణ సర్కిల్‌లోని 17 పోస్టల్ డివిజన్లలో 10వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఆండ్రాయిడ్ మొబైల్‌లో ప్లేస్టోర్‌లో POST-INFO యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సేవలను పొందాలని తెలిపారు.

దేవాలయ అభివృద్ధికి కృషి

కాజీపేట అర్బన్: కడిపికొండలోని చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే రమేష్‌ను ప్రశాంత్‌నగర్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖకృష్ణ, దేవాలయ పూజారి శ్రీనివాసశర్మ, అధ్యక్షుడు కంకణాల సంపత్‌రెడ్డి, నర్మెట మోహన్, కుమారస్వామి, సమ్మిరెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి, రవీందర్, పున్నంచందర్ పాల్గొన్నారు.

కమిషనర్ పర్యటన

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ నగరంలోని 16వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య శుక్రవారం పర్యటించారు. కీర్తినగర్‌లో మినీ స్టేడియం, గొర్రెకుంట కట్ట మల్లన్న చెరువు బండ్‌ల అభివృద్ధికి కావాల్సిన నిధులను కేటాయిస్తామని ఆమె తెలిపారు. జాన్‌పాక శ్మశాన వాటికను పరిశీలించారు.

కట్టెల పొయ్యే మేలు



హసన్‌పర్తి: ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి రమేష్, తదితరులు

గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడంపై ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కంటే పాతకాలం నాటి కట్టెల పొయ్యే మేలని పలువురు తన అసహనం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శుక్రవారం పలు చోట్ల రోడ్డుపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్



దేశాయిపేట: ఏనుమాముల మార్కెట్ ఎదుట



వరంగల్ చౌరస్తా: గ్యాస్ సిలిండర్‌కు ఉరివేసి..



కాశిబుగ్గ: జంక్షన్‌లో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నిరసన



వరంగల్: నిరసిస్తూ కట్టెలతో వంటలు చేస్తూ..



మడికొండ: చౌరస్తాలో



నయీంనగర్: ఐద్వా ఆధ్వర్యంలో..

మడికొండలో వేణుగోపాలుడి కల్యాణం

మడికొండ: మడికొండలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు గ్రామ శివారులోని తోట దగ్గర నుంచి ఊరేగింపుగా స్వామివారిని అశ్వవాహనంపై డప్పుచప్పుళ్ల మధ్య తోలుకుని వచ్చారు. అనంతరం ఎదుర్కోళ్లు నిర్వహించి, 8గంటలకు అర్చకులు వెలగలేటి కృష్ణమాచార్యుల మంత్రోత్సరణల మధ్య మహా వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మినుగు సతీష్, గౌరవ అధ్యక్షుడు దువ్వ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కదార్ల నరేందర్, కల్లెపు నరేష్, పత్తిపాక ఉపేంద్రచారి, రవీందర్, దయాకర్, డాక్టర్ యాదగిరి, రాజేష్‌రెడ్డి, శ్రీనివాసు, వెంకటయ్య పాల్గొన్నారు. మంగళవారం వరకు ప్రతీ రోజు ఉదయం



అశ్వవాహనంపై ఊరేగుతున్న వేణుగోపాలస్వామి

హోమం బలిహరణం, పూర్ణాహుతి, సాయంత్రం 6గంటలకు రథోత్సవం ఉంటుందన్నారు. 7వ తేదీ హోలీ రోజున గజ వాహనంపై స్వామి ఊరేగింపు నిర్వహించిన అనంతరం స్వామివారికి నాగవెళ్లి బండ్ల తీర్థం, ఏకాంతసేవ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: శ్రీరాముడి జన్మనక్షత్రం పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ మెట్టురామలింగేశ్వరస్వామి ఆలయంపై ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారికి విశేష పంచామృతాలతో అభిషేకం, అర్చనలు శుక్రవారం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. ప్రత్యేక యాగశాలలో శ్రీరామ మూలమంత్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణధికారి కే.శేషుభారతి, చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు పరాశరం విష్ణువర్ధనచార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణశర్మ, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్‌రెడ్డి, కుమారస్వామి, ఓర్సు రాజు, బుర్ర సంధ్యారాణి, పెద్ది ప్రభాకర్, ఆలయ సిబ్బంది శ్రీదేవి, భాస్కర్, భక్తులు రాజేందర్, వెంకటేశ్వర్లు, వెంకన్న, రవి పాల్గొన్నారు.

దేశ సంపద కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి..



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

ఖిలా వరంగల్: దేశ సంపదను కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు కేంద్రం దోచిపెడుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో బుస్సా రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలను విస్మరించిన కార్పొరేట్ శక్తులకు మోదీ ప్రభుత్వం కట్టబెడతుందన్నారు. ఈనెల 25 నుంచి ఏప్రిల్ 5 వరకు విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బయ్యారం నుంచి వరంగల్ వరకు నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, బద్రి, రహేలా, ఆరెల్లి రవి, రాజు, అక్బర్‌పాషా, కుమార్, భవాని, యాకూబ్, అమ్జద్ పాల్గొన్నారు.

డయాబెటిక్ ఫుట్‌కేర్ క్లినిక్ ప్రారంభం



ఫుట్‌కేర్‌ను ప్రారంభిస్తున్న శేషుమాదవ్

హన్మకొండ చౌరస్తా: రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వలన రక్త నాళాలు, కాళ్ల నరాలు దెబ్బతింటాయని, తద్వారా పాదాలకు చిన్న గాయమైన మానకుండా గాంగ్రీన్ మారే అవకాశాలు ఉంటాయని ప్రముఖ మధుమేహ నిపుణుడు, డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు అన్నారు. హనుమకొండలోని కేర్ డయాబెటీస్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుట్‌కేర్ సెంటర్‌ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎథికల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎం.శేషుమాధవ్ హాజరై ప్రారంభించి, మాట్లాడారు. డయాబెటిక్ రోగులు పాదంలో గాయమైనా, పుండ్లు ఉంటే అశ్రద్ధ చేయొద్దని తక్షణమే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఆర్ విద్యాసాగర్, ప్రవీణ్‌రెడ్డి, భాస్కర్, కొత్తగట్టు శ్రీనివాస్, సుధీర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ అర్బన్: అంగన్‌వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం మూడో రోజుకు చేరింది. కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించారు. సీపీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, పుల్ల రమాదేవి, శోభారాణి, స్వరూప, అంగన్‌వాడీల ఆందోళనకు బీఎస్పీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్నం సునీల్ మద్దతు ప్రకటించారు.



కలెక్టరేట్‌కు ర్యాలీగా వస్తున్న అంగన్‌వాడీలు

వరంగల్ రూరల్: ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చే వరకూ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి హెచ్చరించారు. వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రెండోరోజూ కలెక్టరేట్ ఎదుట ధర్నా కొనసాగింది.

'రాష్ట్రంలో రాక్షస పాలన'



పడమరకోటలో మాట్లాడుతున్న సురేఖ

ఖిలా వరంగల్: తెలంగాణలో రాక్షస పాలన సాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కొండా సురేఖ విమర్శించారు. రేవంత్‌రెడ్డికి సంఘీభావంగా కొండా దంపతులు చేపట్టిన హాథ్‌సే హాథ్ జోడో యాత్ర లభిస్తున్న ప్రజాఆదరణ చూసి ఓర్వలేకనే ఫ్లెక్సీలను చించివేస్తున్నారని ఆమె మండిపడ్డారు. యాత్ర సందర్భంగా మధ్యకోటలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించివేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సురేఖ డిమాండ్ చేశారు. యాదవ వీధిలో చించివేసిన ఫ్లెక్సీ ఎదుట నాయకులతో కలిసి ఆమె ఆందోళన చేశారు. హాథ్‌సే హాథ్ జోడో యాత్రలో భాగంగా శుక్రవారం వరంగల్ 37, 38 డివిజన్ స్వయం భూ శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆతర్వాత గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. నల్గొండ రమేష్, మీసాల ప్రకాశ్, రాము, చిప్ప వెంకటేశ్వర్లు, అఖిల్, వీరన్న, శివ పాల్గొన్నారు.

విద్యార్థులే.. ఉపాధ్యాయులుగా..



స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

హసన్‌పర్తి: వంగపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలిగా అరుణకుమారి, మన బడి-మన బాధ్యత నియోజకవర్గ కన్వీనర్ దోమ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెనాల్‌లో చిన్నారి మృతదేహం

రామన్నపేట :కాకతీయ కెనాల్‌లో శుక్రవారం డాక్టర్స్ కాలనీ సమీపంలో స్థానికులు ఆరేళ్ల చిన్నారి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా.. వారు మృతదేహాన్ని వెలికితీసి ఎంజీఎం మార్చరీకి తరలించారు. దర్యాప్తులో చిన్నారి పేరు కొమురే దుర్గాభవానిగా గుర్తించామని, చిన్నారి మిస్సింగ్‌పై కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని మట్టెవాడ పోలీసులు తెలిపారు.

నిరసనలో మెప్మా ఆర్పీలు

వరంగల్ చౌరస్తా: రాజకీయాలకు అతీతంగా పట్టణ స్వయం సహాయక మహిళ సంఘాల ఆర్థిక స్వావలంబనకు పాటుపడాల్సిన మెప్మా ఆర్పీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం గ్యాస్ ధరల పెంపును బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు వరంగల్ చౌరస్తాలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో 20 మందికి పైగా ఆర్పీలు పాల్గొనడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మల్లికాంబలో ఉచిత వైద్య శిబిరం



చిన్నారులతో జ్యోతిరెడ్డి, డాక్టర్ సుదీప్, రామలీల

హన్మకొండ అర్బన్: ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని పిల్లలకు జ్యోతి రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అపర్ణ ఈఎన్‌టీ ఆస్పత్రి వైద్యులు మాడిశెట్టి సుదీప్ ఆధ్వర్యంలో పిల్లలకు వినికిడి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వినికిడి సమస్య ఉన్న ఒకరికి రూ.45వేల విలుగల వినికిడి పరికరాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దూదిపాళ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.. మల్లికాంబ కేంద్రంలో చిన్నారుల కోసం వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనాథలు, దివ్యాంగులకు సేవ చేసేందుకు జ్యోతిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. అనంతరం మల్లికాంబ మనోవికాస సంస్థకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో వైద్యులు వినిల్‌రెడ్డి, లింగయ్య, సుమంత్, ఎస్ఆర్ఐ మైత్రి, మల్లికాంబ నిర్వాహకురాలు బండా రామలీల, కోడం కల్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతోనే ఉన్నతంగా రాణిస్తారు

హసన్‌పర్తి: విద్యార్థులు సత్ప్రవర్తన అలవర్చుకున్నప్పుడే ఉన్నతంగా రాణిస్తారని సీడబ్ల్యూసీ సభ్యుడు కజాంపురం దామోదర్ అన్నారు. హసన్‌పర్తి మండలం మడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, విద్యారణ్యపురి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి దామోదర్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఎంచుకుని ఆదిశగా కృషి చేస్తే ఉత్తమ ఫలితాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే అన్ని రంగాల్లో పాల్గొని పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. చిన్నప్పటి నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ఉపాధ్యాయులు సుధాకర్‌రావు, ముకుందారెడ్డి, విజయపాల్‌రెడ్డి, మధుసూదన్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దామోదర్

సైఫ్‌పై హత్య కేసు నమోదు చేయాలి

హన్మకొండ అర్బన్/విద్యారణ్యపురి: డాక్టర్ ప్రీతి మరణానికి కారణమైన నిందితుడు సైఫ్‌పై హత్య కేసు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్‌హెచ్‌పీఎస్, ఎంఎస్ఎఫ్, డీఎస్పీ, బీఎస్పీ నాయకులతో కలిసి శుక్రవారం రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ప్రీతి మరణానికి కారణమైన కేఎంసీ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడీ కేసును తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న ఎంజీఎం సూపరింటెండెంట్‌ను తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబానికి రూ.5 కోట్ల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మందకుమార్ మాదిగ, ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బానోత్ వసంత్ నాయక్, శనిగరం రాజు, బీఎస్పీ అట్లూరి పద్మ, అజ్మీరా వెంకట్, గుగులోత్ రమేష్‌నాయక్, లావుడ్య శ్రీనునాయక్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మెడికో ప్రీతికి నివాళి

కాజీపేట రూరల్: కాజీపేట జంక్షన్‌లో శుక్రవారం ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ కాజీపేట అన్ని బ్రాంచీల నాయకులు మెడికో ప్రీతికి నివాళులర్పించారు. కాజీపేట రైల్వే ఎస్సీ ఎస్టీ కార్యాలయం నుంచి కాజీపేట జంక్షన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో వీరన్న, కెఎస్.రావు, మురళికృష్ణ, నరేష్, సంపత్, శ్రీనుబాబు, శ్రీనివాస్ నాయక్, కిషన్, జగ్గారావు, కె.వి.రావు, ఎంకె.మూర్తి, సంతోష్‌కుమార్, నర్సింగరావు, కొమ్మాలు, రఘు, హరిబాబు, ఆనంద్‌బాబు, వెంకటేశ్వర్లు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎస్ఆర్‌లో సైన్స్‌ఫెయిర్ ప్రారంభం

హన్మకొండ అర్బన్ : హనుమకొండ అడ్వకేట్స్ కాలనీలోని ఎస్ఆర్ నేషనల్ హై స్కూల్‌లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన(అంకురం 2023)కు ముఖ్య అతిథిగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి హాజరయ్యారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో 5 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు రూపొందించి, ప్రదర్శించిన వివిధ రకాలైన ఎగ్జిబిట్లను వారు తిలకించి, మాట్లాడారు. ఈ విద్యా విజ్ఞానికి ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని, నైపుణ్యాన్ని ఆలోచనా విధానాన్ని కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ డైరెక్టర్ ఎ.సంతోష్‌రెడ్డి, ఎస్ఆర్ చీఫ్ జోనల్ మనోజ్, జోనల్ ఇన్‌చార్జ్ లక్ష్మీప్రసన్న, ప్రిన్సిపాల్ అనితారెడ్డి పాల్గొన్నారు.



ఎగ్జిబిట్స్ పరిశీలిస్తున్న వరదారెడ్డి

సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ఎంహెచ్ఆర్ఎం విభాగంలో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన డాక్టర్ శ్రీనివాస్‌రావును పలువురు శుక్రవారం ఆ విభాగంలో సన్మానించారు. సన్మానించినవారిలో డాక్టర్ నారగోని శ్రీనివాస్, డాక్టర్ మామిడిశెట్టి నాగరాజు పటేల్, డాక్టర్ రవీందర్, డాక్టర్ ప్రేమ్‌కుమార్, డాక్టర్ మల్లేశం, నరేష్, నాగరాజు ఉన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

కాశిబుగ్గ: వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య శుక్రవారం ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. వరంగల్ జీఆర్పీ పోలీసులు, 108 సిబ్బంది వేణు, చైతన్య తెలిపిన వివరాల ప్రకారం సుమారు 25–30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి నగరంలోని ప్రకాష్‌రెడ్డి పేట సమీపంలో తాగిన మైకంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టింది. దీంతో రెండు కాళ్లు, చేయి విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. 108 సిబ్బంది ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బాధితుడు ఇంకా స్పృహలోకి రాకపోవడంతో పూర్తి వివరాలు తెలియలేదని రైల్వే పోలీసులు తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వరంగల్: వరంగల్ ఎల్‌బీనగర్ తిలక్‌రోడ్డు సమీపంలోని హిందూ స్మశాన వాటికలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్లు పుర్కాన్, సురేష్‌జోషి, ఆర్టీఏ సభ్యులు గోరంటల మనోహర్, గోరంటల రాజు, రామచందర్, అకెన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై వెంకన్న

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలో కొలువుదీరిన గోదాదేవి, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి గరుడసేవను ఆలయ పాలక మండలి అధ్యక్షులు పంజాల అశోక్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. దేవతామూర్తులను గరుడ వాహనంపై ఉంచి పుర వీధుల్లో డప్పు, వాయిద్యాలతో పాటు కోలాటం వేస్తూ నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహిస్తున్నారు. మేజర్ నరేందర్ పాల్గొన్నారు.

గీత కార్మికులందరికీ పింఛన్లు ఇవ్వాలి

కాజీపేట: అర్హులైన గీత కార్మికులకు వృద్ధాప్య పింఛన్ ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన ఆదేశాలను జారీ చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ డిమాండ్ చేశారు. కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో సంఘం సభ్యులతో కలిసి శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సురేందర్, కుమారస్వామి, క్రాంతికుమార్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళాకారులకు అభినందన

హన్మకొండ కల్చరల్ : దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జబర్దస్త్ కమెడియన్ వేణు దర్శకత్వంలో నిర్మించిన బలగం సినిమాలో జిల్లాకు చెందిన కళాకారులు రంగస్థల కళాకారుల ఐక్యవేదిక కమిటీ సభ్యులు జీవి బాబు, వేముల ప్రభాకర్ ముఖ్యపాత్రలను పోషించారు. శుక్రవారం బలగం సినిమా థియేటర్‌లలో విడుదలైన సందర్భంగా వారిని ఐక్యవేదిక కమిటీ అధ్యక్షుడు కాజీపేట తిరుమలయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ఆర్ మూర్తి , ఉపాధ్యక్షులు కళారాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి జెఎస్ శర్మ, ఆకుతోట లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు సాదుల సురేశ్, కుసుమ సుధాకర్, వల్లల శైలజ, జూలూరు నాగరాజు, జనార్ధన్, విజయరాజ్ తదితరులు అభినందించారు.

కంచె ఏర్పాటుకు ఆదేశాలు

దేశాయిపేట: నగరంలోని 3వ డివిజన్ శ్రీరాఘవేంద్ర ఆర్టీసీ కాలనీ సొసైటీ స్థలాన్ని అక్రమణ చేయకుండా గ్రేటర్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిందని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిన్నింటి ప్రకాశ్‌రావు తెలిపారు. శుక్రవారం సొసైటీ స్థలం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అరూరి రమేష్, కార్పొరేటర్ జన్ను షీబారాణీ, పోలీసు కమిషనర్, గ్రేటర్ కమిషనర్‌లకు కాలనీ వాసుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్‌లోకి న్యూమోడల్ హోండా సిటీ కార్



కారును అందజేస్తున్న ఎమ్మెల్యే నరేందర్

దేశాయిపేట: వరంగల్ ఆటోనగర్‌లో గల గ్రీన్ హోండా కార్ షోరూంలో ప్రముఖ హోండా కార్ ఇండియా లిమిటెడ్ నుంచి సరికొత్త సిటీ 5జీ ఆర్‌డీఈ మోడల్ కార్‌ను శుక్రవారం ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కంపెనీ ఎండీ కపిల్ ప్రసాద్, సీఈఓ వివేక్‌లు మాట్లాడారు. పెట్రోలు ప్రారంభ ధర ఎక్స్–షోరూం రూ.11.49లక్షలు, ఎలక్ట్రిక్ వెహికల్ ఎక్స్–షోరూమ్ ప్రారంభ ధర రూ.18.89లక్షలతో పాటు ఒక కొత్త కలర్‌తో లభిస్తుందని తెలిపారు. మేనేజర్ పరమేశ్వర్, రాకేష్, రంజిత్, శ్రీనివాస్‌రెడ్డి, రాగిణి, గీత, వెంకట్, శ్రీనివాస్ పాల్గొన్నారు.